పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# బిసి, అంటే కులం కాదు వర్గం అని నిరూపిద్దాం

## అంబేద్కర్ మరియు పూలే ఫౌండేషన్ నాయకులు



**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జూన్ 30**

శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ నందు సోమవారం నాడు అంబేద్కర్ పూలే ఫౌండేషన్ బీసీల ఆత్మగౌరవ సభకు వేలాదిగా తరలి రండి అంటూ బీసీ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసా రత్నం మాట్లాడుతూ జూలై 06 న తిరుపతి లోని ఇందిర మైదానం నందు అంబేద్కర్, పులే,బి.సి.ఆత్మగౌరవ సభను విజయవంతం చెయ్యాలని కోరారు. జ్యోతిరావు పూలే అంటే, వెనుకబడిన తరగతుల వర్గానికి చెందిన వాడిని, అంబేద్కర్ అంటే ఎస్సీ వర్గానికి చెందిన వాడిని వీళ్ళను వేరుచేసి మనం మాట్లాడుతున్నాం. మనసులు కులాలు వేరే వేరు అయిన అంబేద్కర్ పూలే ఆశయాలు ఒక్కటేనని సమాజంలో జరుగుతున్న అసమానతలను అన్యాయాలను ఎదిరించి ప్రశ్నించిన వీరులుగా చరిత్రలో నిలిచిపోయారని దీనిని మనం అంతా గమనించి నడుచుకుంటే మన వెనకటి తరాలకు మంచిదని మాజీ మంత్రి ఎమ్మెల్యే పరసారత్నం అన్నారు. అలాగే రాష్ట్రంలోని బి.సి సంఘాలు నాయకులు మద్దతు పలికి బి.సి ఆత్మగౌరవ సభను విజయవంతం చెయ్యాలని కోరారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మరియు తిరుపతి జిల్లా ఇంచార్జ మంత్రి ఆనగాని సత్య ప్రసాద్ ను ఆహ్వానిస్తామని,బి.సి సభ రోజున మంత్రిని వంద తల్వార్ లతో సన్మానించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లోని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బి.సి శాఖ మంత్రి సవితమ్మ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితర బి.సి మంత్రులను మరియు ఎమ్మెల్యేలను కుడా ఆహ్వానిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సభలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. సంఘాల నాయకులను ప్రభుత్వం గుర్తించాలి. జానపద కళ రాష్ట్ర అధ్యక్షులు సాంస్కృతిక జాతీయ అధ్యక్షులు యాదగిరి. జానపద కళ రాష్ట్ర అధ్యక్షులు సాంస్కృతిక జాతీయ అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ వెనుకబడిన ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే ప్రజా సంఘాలలోని నాయకులకు గుర్తింపు లేకుండా పోయిందని ప్రజా సంఘాలను, నాయకులను ప్రభుత్వాలు గుర్తించేలాని కోరారు. అవసరమైతే ప్రజాసామ్య బద్ధంగా ఉద్యమాలు కొనసాగించాలని యాదగిరి అన్నారు. జూలై 6 తేదీన తిరుపతి పట్టణం ఇందిరా మైదానంలో జరుగు బీసీ ఆత్మగౌరవ సభకు కుల మతలతో సంబంధం లేకుండా అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ,బీసీలు అంటే వేర్వేరు కాదు మనమంతా ఒకటే మేమంతా ఒకటే దండోరా వేసి ధరణి దద్దరెల్లెల్ల సభను జయప్రదం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు కె.నాగరాజ్ గౌడ్, జె.వి.కే.యస్ అధ్యక్షులు యాదగిరి.పులిమామిడి,విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పోలూరి నాగార్జున శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు టి.గురుసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

## ఒకొక్కరికి రూ.6లక్షల జరిమానా

## తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి.

**తిరుపతి/పెన్ పవర్/జూన్ 30**

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, ఒకొక్కరికి రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి శ్రీ నరసింహమూర్తి గారు సోమవారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 27/2016 కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టయ్యారు. వీరు తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన జె. దామోదరం, ఏ. హరిప్రసాద్ కాగా ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ చంద్రగిరి మండలం, పాండురంగవారి పల్లి ప్రాంతంలో పట్టుబడ్డారు. వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

# క్రీడా వికాస కేంద్రం నిర్మాణ పనులు పునఃప్రారంభం

- శంకుస్థాపన చేసిన శాప్ ఛైర్మన్ రవినాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని









**చంద్రగిరి/పెన్ పవర్/జూన్ 30**

చంద్రగిరిలోని బాలుర పాఠశాల ప్రాంగణంలో గత వైసీపీ నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడావికాస కేంద్రం నిర్మాణ పనులకు శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీకారం చుట్టారు. రూ.1.53కోట్లతో క్రీడావికాస కేంద్రం పునఃప్రారంభం పనులకు సోమవారం వారిరువురూ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలవైపు మొగ్గు చూపేలా ప్రోత్సాహకాలు కల్పిస్తుందన్నారు. గత వైసీపీ పాలకుల స్వార్థ రాజకీయాల వల్ల క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో క్రీడలను ప్రోత్సహిస్తుంది చంద్రబాబు ఒక్కరేనని, దేశంలోనే ది బెస్ట్ స్పోర్ట్స్ పాలసీని ప్రకటించడంతోపాటు 3%ఉద్యోగ రిజర్వేషన్లతో ఎటువంటి రాత పరీక్షలు లేకుండా క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చే అవకాశం కల్పించిన వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. దానిలో భాగంగా నేడు క్రీడా వికాస కేంద్రం పనులను పునఃప్రారంభించామన్నారు. కూటమి ప్రభుత్వంలో సంవత్సర కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా 937 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. గత వైసీపీ పాలకులు సకాలంలో గుత్తేదారుడుకి మంజూరు అయిన బిల్లులు చెల్లించడంలో అలసత్వం వహించడంతో క్రీడా వికాస్ కేంద్రం సగంలో నిలిచిపోయిందన్నారు. ఎలక్షన్ సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చామని, అధికారం చేపట్టిన తరువాత క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలించడంతోపాటు పనులను పునఃప్రారంభించామన్నారు. నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారుడిని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ ఇ.రజనీ, డీఎస్డీఓ శశిధర్, అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి ఘనంగా వీడ్కోలు










**తిరుపతి, పెన్ పవర్ జూన్ 30**

జిల్లా పోలీసు అధికారి హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో, అదనపు జిల్లా పోలీసు అధికారి రావి మనోహరచారి ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమం తిరుపతి పోలీసు అతిథి గృహంలోని సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. పదవీ విరమణ పొందుతున్న సిబ్బందిని కౌగిలించుకుంటూ, పోలీసు విభాగానికి వారి సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. “పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, కుటుంబంతో కలసి ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పెన్షన్ వంటి వరం ఉన్నప్పటికీ, జీవనశైలిని స్వయం ఆధారంగా నిర్వహించాలి. పిల్లలపై ఆధారపడే అవసరం లేదు” అని చెప్పారు. ఈ సందర్భంగా మరిన్ని విషయాలను గుర్తుచేశారు. “తల్లిదండ్రుల సేవలను పిల్లలు గుర్తు పెట్టుకోవాలి. తల్లి దగ్గర పిల్లల మమకారం ఎక్కువగా ఉంటుంది. తండ్రి ఉద్యోగంలో ఉండడం వల్ల కుటుంబానికి దూరమవుతాడు. అందుకే తల్లిదండ్రుల మనస్సును బాధ పెట్టకుండా, ప్రేమతో చూసుకోవాలి.”

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న పదవీ విరమణ పొందిన సిబ్బంది వివరాలు:**

1. వెంకట చలపతి – హెడ్ కానిస్టేబుల్ (తొట్టంబేడు పోలీసు స్థానం)
2. మునిరత్నం – హెడ్ కానిస్టేబుల్ (డిఏఆర్, తిరుపతి)
3. రామమూర్తి – అసిస్టెంట్ ఉపపాలక అధికారి (వెస్ట్ పోలీసు స్థానం)
4. హరి నారాయణ రెడ్డి – అసిస్టెంట్ ఉపపాలక అధికారి (ఎయిర్‌పోర్ట్ పోలీసు స్థానం)
5. రమేష్ – అసిస్టెంట్ ఉపపాలక అధికారి (అలిపిరి పోలీసు స్థానం)
6. రాజశేఖర్ రెడ్డి – ఉపపాలక అధికారి (డిఏఆర్, తిరుపతి)
7. రమణా రెడ్డి – ఉపపాలక అధికారి (డిఏఆర్, తిరుపతి)
8. వెంకట సిద్ధా రెడ్డి – హెడ్ కానిస్టేబుల్ (బాకరాపేట పోలీసు స్థానం)
9. రెడ్డప్ప – పోలీసు అధికారి (సీసీఎస్, తిరుపతి)
10. పుర్యా నాయక్ – పోలీసు అధికారి (వెస్ట్ పోలీసు స్థానం)
11. పండు –అసిస్టెంట్ ఉపపాలక అధికారి (శ్రీహరికోట %--% నాయుడుపేట పోలీసు స్థానం). ఈ కార్యక్రమంలో రమణా రెడ్డి (ఆర్ఐ), రాజశేఖర్ రెడ్డి (ఎంటీఓ), సోమశేఖర్ రెడ్డి (పోలీసు సంఘం ప్రతినిధి), పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం స్మృతిచిహ్నాలు, శాలువాలు అందజేసి, ఘనంగా వీడ్కోలు తెలిపారు.

# ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

## 2న వి.కోట నుంచి ప్రారంభం

**పలమనేరు జూన్ 29, (పెన్ పవర్)**

రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశ్యంతో చేపట్టదలచిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సమన్వయ కమిటీ సభ్యులతో అయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటి వరకు ప్రజలకు చేసిన సంక్షేమం అభివృద్ధిపై గ్రామ స్థాయిలోని ప్రజలకు తెలియ జేయడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారించ డమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇందుకోసం (కేఎస్ఎస్) కుటుంబ సాధికారిక సభ్యులుగా ఉన్న వారు బాధ్యత తీసుకొని పార్టీ రూపొందించిన ఫార్మట్ ప్రకారం వివరాలను పొందుపరచాల్సి ఉంటుందన్నారు.ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం.కాబట్టి పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికి సంక్షేమ ఫలాలు తప్పక అందేలా చూడాలన్నారు.బూత్ లెవల్ స్థాయిలో కనీసం రోజుకు 50 కుటుంబాలకు తగ్గకుండా ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు.ఇక ఈ కార్యక్రమం నియోజకవర్గం లోని వి.కోట మండలం కొంగాటం పంచాయతీ నుంచి ఈ నెల 2న ప్రారంభించి,ఏక కాలంలో అన్ని మండలాల్లో విజయవంతంగా సాగేలా చూడాలని కోరారు.అనంతరం కార్యక్రమ కార్యాచరణ పై నాయకులతో ఆయన చర్చించారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆర్వీ బాలాజీ,విజయ భాస్కర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ,సోమశేఖర్ గౌడ్,ఆనంద,నాగరాజు రెడ్డి, కుట్టి, నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్,రాంబాబు,గిరి, ప్రతాప్, బ్రహ్మయ్య, ఖాజా, నాగరాజు, చౌడప్ప, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

## ఆర్డీఓ కు వినతి పత్రం అందజేసిన బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర నాయకులు

**కావలి పెన్ పవర్ – జూన్ 30**


కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్,బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు, బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డిఓ వంశీకృష్ణను వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో రెండవ ముఖ్య పట్టణముగా,ఏ వన్ గ్రేడ్ మున్సిపాలిటీగా నియోజవర్గ కేంద్రముగా కావలి పట్టణం ఉన్నప్పటికీ పట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పాస్ అయినప్పటికీ ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో ప్రైవేట్ కళాశాలలలో లక్షల రూపాయల ఫీజులు హాస్టల్ ఫీజులు డబ్బులు కట్టలేక పదో తరగతి పూర్తయిన నిరుపేద కుటుంబాలకి చెందిన విద్యార్థిని విద్యార్థులు చదువు మానివేసి వివిధ పనులకు వెళ్ళిపోతున్నారు అన్నారు. దీనివల్ల కావలిలో ఉన్నత విద్యకు నిరుపేద విద్యార్థులు దూరం అవుతున్నారు అని ఉన్నత విద్యకు బడ్జెట్లో వేలకోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినప్పటికీ, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం వలన ప్రభుత్వ బడ్జెట్ కావలి పట్టణంలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థి విద్యార్థులకు అందడం లేదన్నారు. కావలి టౌన్ రూరల్ మండలంలో సుమారు లక్ష 50 వేల మంది జనాభా ఉన్నప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలలు లేకపోవడం నిజంగా దురదృష్టం అని ఇప్పటికైనా ఈ సమస్యను ఉన్నత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర బిసి ఐక్యత భవన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.



# జాబ్ మేళాకు విశేష స్పందన

## 1000 ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా 20 కంపెనీలతో ఇంటర్వ్యూలు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షిస్తున్న కూటమి నేతలు.










**ఉదయగిరి పెన్ పవర్ - జూన్ 30**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సారథ్యంలో వింజమూరులోని శ్రీ నేతాజీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న జాబ్ మేళాకు సోమవారం విశేష స్పందన లభించింది. డిగ్రీ కళాశాలలోని మూడు ఫ్లోర్లు ఉండగా ఒక్కొక్క ఫ్లోర్ కు ఒక కూటమి నేతను ఇంచార్జి గా నియమించి ఒక్కొక్క హెచ్ఆర్ కు ఒక వాలంటీరు ను అందుబాటులో ఉంచి సుమారు 20 తరగతి గదులలో 20 కంపెనీలతో ఇంటర్వ్యూలను వేగవంతంగా నిర్వహిస్తున్నారు. ఇంటర్వ్యూలు అయిన వెంటనే అక్కడకు అక్కడే నియామక పత్రములు ఇస్తున్నారు. 1000 ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయి. డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్.కె అబ్దుల్ ఖయ్యూమ్, రీజినల్ ప్లేసెమెంట్ ఆఫీసర్ కిరణ్మయి, పర్యవేక్షణలో కంపెనీల హెచ్ఆర్ లు యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. కూటమి నాయకుల నేతృత్వంలో యువతీ యువకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చి విజయవంతంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. కళాశాల యాజమాన్యం సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. కళాశాల కరస్పాండెంట్ కె.వి రత్నం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గురజాల రామ్ గోపాల్ అన్ని వసతులు సమకూర్చడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, చంద్ర మానస, మండల కన్వీనర్లు గొంగటి రఘునాథరెడ్డి, గూడా నరసారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన,సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి,పోలినేని చంద్రబాబు నాయుడు, తెలుగు యువత దాసరి అశోక్, కొమ్మి ప్రభాకర్, పూసల వెంగప నాయుడు, అన్నపురెడ్డి వెంగళరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలగాటి భాస్కర్ రెడ్డి కోట మండలం టీడీపీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక





**గూడూరు, పెన్ పవర్, జూన్ 30**

కోట మండలంలో టీడీపీ అధ్యక్ష పదవిపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. గూడూరు టీడీపీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్ సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో నలుగురు అభ్యర్థులు పోటీ నుంచి వైదొలగడంతో పలగాటి భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎంపికయ్యారు. పార్టీ ఆవిర్భావం నుండి టీడీపీలో కొనసాగుతున్న ఆయన, కొక్కుపాడు గ్రామానికి చెందినవారు. శాంత స్వభావం, అందరిలో కలిసిమెలిసి ఉండే వ్యక్తిత్వంతో పలగాటి భాస్కర్ రెడ్డి కోట మండలంలో తిరుగులేని నేతగా గుర్తింపు పొందారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో కోట మండలంలో టీడీపీ మరింత బలోపేతం కానుందని విశ్వాసం వ్యక్తమవుతోంది.

## భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్‌గా శరవణ కుమార్ నియామకం

**పలమనేరు జూన్ 30, (పెన్ పవర్):**

పలమనేరు మండలానికి చెందిన భారతీయ జనతాపార్టీ నాయకులు శరవణ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గా సోమవారం రాష్ట్ర నాయకత్వం నియమించారు. ఈసందర్భంగా రాష్ట్ర,కేంద్ర మరియు జిల్లా నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత 20సంవత్సరాలుగా వివిధ విభాగాల్లో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేసారు. ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఈ పదవిని ఇచ్చి గుర్తింపు నిచ్చారు. కాగా రాష్ట్ర నాయకుని ఎన్నుకోవడంలో కౌన్సిల్ మెంబెర్ కీలక పాత్ర ఉంటుంది. అంతటి గొప్ప అవకాశం ఇచ్చిన పార్టీ నాయకత్వం నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిజాయితీగా పనిచేస్తానని ఈసందర్భంగా ఆయన తెలిపారు.



## పెయింజల్ తుఫాన్ నష్టపరిహారాన్ని రైతులకు ఎప్పుడు చెల్లిస్తారు

### జిల్లా అధికారులను ప్రశ్నించిన- భారతీయ కిసాన్ సంఘ్





**పెళ్లకూరు :పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 30**

భారతీయ కిసాన్ సంఘ్ తిరుపతి జిల్లా వారి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా డిప్యూటీ కలెక్టర్ ని మరియు జిల్లా వ్యవసాయ అధికారిని గ్రీవెన్స్ డేలో కలవడం జరిగింది. జిల్లా కమిటీ వారు వివిధ విషయాలు అనగా 2024 నవంబర్,డిసెంబర్ మాసాలలో పెంజల్ తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల యొక్క నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరడం జరిగింది. అయితే ప్రభుత్వము నిధులు కేటాయించిన తర్వాత రైతులకు అందజేస్తామని అధికారులు చెప్పడం జరిగింది. రబీలో నష్టపోయిన రైతులకి ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వకపోతే ఎడగారిలో యేసే పంటలను రైతులు ఎలా సాగు చేసుకుంటారు. విపత్తుల నిధులు ఏమయ్యా అని వారు ప్రశ్నించారు. ఇకనైనా నిధులు రైతులకు అందజేయాలని కోరారు. అలాగే ఎడగారు వేసిన పంటలకు ఎరువుల కొరత ముఖ్యంగా యూరియా కొరత తీవ్రంగా ఉంది అని అధికారులు దృష్టికి తీసుకు పోవడం జరిగింది.వెంటనే కొరత లేకుండా చూస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి పాదర్తి రాజారెడ్డి , తిరుపతి జిల్లా అధ్యక్షులు ఇండ్ల శశికిరణ్, జిల్లాసహకార దర్శి లోక్కు చెంచు కృష్ణయ్య , కోశాధికారి తుమ్మ తోటి మునేయ్య,పెళ్లకూరు మండల అధ్యక్షులు లోక్కు ప్రసాద్ , నాయుడుపేట మండల ఉపాధ్యక్షుడు మధనం బేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సాంస్కృతిక పోటీలు ప్రారంభం




**కావలి పెన్ పవర్ - జూన్ 30**

ప్రపంచ రక్తదాతల దినోత్సవాల సందర్భంగా కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలలో సాంస్కృతిక పోటీలను సోమవారం ప్రారంభించారు. రెడ్ క్రాస్ భవనంలో ఈ పోటీలను కావలి రెడ్ క్రాస్ పోషకసభ్యులు, 'కళాబంధు ' మన్నేమేల గోవిందరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త డి వి ఫణికుమార్, ప్రముఖ గాయకులు సూరిశెట్టి రామచంద్రరావు, టంగుటూరి జయశ్రీ లు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులలో రక్తదానం పై అవగాహన పెంచేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం నుండి శనివారం వరకు పోటీలను నిర్వహించి, ఆదివారం విజేతలకు బహుమతి ప్రధానం చేస్తామని అన్నారు. సోమవారం లలితగీతాల నిర్వహించగా, పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, తలస్సేమియా ఆసుపత్రి సభ్యులు కల్లయ్య, జన విజ్ఞాన వేదిక అధ్యక్ష కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.




## భూసమీకరణ ప్రక్రియ పూర్తి - నడికూడి శ్రీకాళహస్తి రైలు మార్గం సుగమం



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్ జూన్ 30**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నడికూడి–శ్రీకాళహస్తి రైల్వేలైనుకు సంబంధించి ప్రకాశం జిల్లాలో భూ సమస్యలు పరిష్కారమయ్యాయి. దశాబ్ద కాలంగా ఈ రైలు మార్గం నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయి. భూసేకరణ, నిధుల సమీకరణ తదితర సమస్యలతో పనులు నత్తనడకన సాగుతూ వచ్చాయి. పూర్తిగా వెనకబడిన పల్నాడు, పశ్చిమ ప్రకాశం ప్రాంతాల్లో అభివృద్ధికి చోదకంగా నిలిచే ఈ రైలు మార్గాన్ని కేంద్ర ప్రభుత్వం 'ప్రగతి' కార్యక్రమంలో చేర్చి ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రతి వంద రోజులకు సమీక్షిస్తూ వచ్చింది. జిల్లా నుంచి సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సైతం సమీక్షలో పాల్గొని భూసేకరణపై చేపడుతున్న చర్యలపై ఎప్పటికప్పుడు నివేదిస్తూ వచ్చారు. జిల్లాలోని కనిగిరి, పొదిలి, దర్శి, పామూరు, కురిచేడు పరిధిలో భూముల సమీకరణపై పలు అడ్డంకులు ఎదురయ్యాయి. భూ యజమానులకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడం, దశాబ్దాల కిందట చనిపోయినవారి పేరిట భూములుండడంతో వారి వారసుల వివరాలు అందకపోవడం వంటివి పరిహారం పంపిణీలో సమస్యగా మారాయి. కొన్నిచోట్ల కోర్టు కేసులు నడిచాయి. దీంతో రెవెన్యూశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూ సమస్యలను పరిష్కరించారు. పరిహారం పంపిణీలో ఇబ్బందులు తొలగించి భూ సమీకరణ ప్రక్రియను పూర్తి చేశారు. మొత్తం మీద జిల్లాలో రైల్వేలైను నిర్మాణానికి మార్గం సుగమమైంది.

జిల్లా పరిధిలో రైలు మార్గం పొడవు: 103 కిలోమీటర్లు

రైతుల నుంచి సేకరించిన భూములు : 1,923 ఎకరాలు

రైలు మార్గం పరిధిలో మండలాలు : 5.

## మార్షల్ ఆర్ట్సులో మాస్టర్ ధనుష్‌కు డాక్టరేట్ అందించిన వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ






**శ్రీకాళహస్తి: పెన్ పవర్ ప్రతినిధి జూన్ 30**

శ్రీకాళహస్తి పట్నంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న కెన్ షేటో రియో కరాటే ఇన్స్టిట్యూట్ మాస్టర్ ధనుష్ కు వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ వారు 21 సంవత్సరాలు సాధనకు ఫలితంగా ఈరోజు డాక్టరేట్ సర్టిఫికెట్ను ప్రకటించారు. ఈ సందర్భంగా వారి విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు చిరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనుష్ మాట్లాడుతూ.... 21 సంవత్సరాల మార్షల్ ఆర్ట్స్ సాధనకు ఫలితం ఈరోజున స్పోర్ట్స్ కోటాలో డాక్టరేట్ సర్టిఫికెట్ ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, అలాగే నాకు శుభాకాంక్షలు తెలిపిన మా విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. దీని తర్వాత మార్షల్ ఆర్ట్స్ లో ఎన్నో విజయాలు సాధించి, మన దేశానికి మంచి పేరు తెస్తానని తెలిపారు.

## వంగవీటి రాధ క్రిష్ణను ఆహ్వానించిన ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్ - జూన్ 30**

కావలి పట్టణ నడిబొడ్డున మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డు పై ఏర్పాటు చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు జాతి ఆణిముత్యం వంగవీటి మోహన రంగా కాంశ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జులై 2వ తేదీన జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనవలసినదిగా వంగవీటి మోహన రంగా కుమారుడు వంగవీటి రాధ క్రిష్ణా ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, కావలి కాపు నేతలు, రంగా అభిమానులు విజయవాడలో సోమవారం కలిసి ఆహ్వానించారు. తప్పక విచ్చేస్తానని రాధ క్రిష్ణ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.



## తొట్టంబేడు తహసిల్దారుగా పి.భారతి బాధ్యతలు స్వీకరణ...



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్ జూన్ 30**

తొట్టంబేడు తహసిల్దార్ గా పి భారతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమెకు కార్యాలయ సిబ్బంది సాగర స్వాగతం పలికి బాధ్యతలు అప్పగించారు. గతంలో ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన యు.లక్ష్మీనారాయణ సాధారణ బదిలీల్లో భాగంగా తిరుపతి కలెక్టరేట్ కు వెళ్లారు. ఆయన స్థానంలో తిరుపతి కలెక్టరేట్లో ఏవో గా పనిచేస్తున్న పి. భారతి తొట్టంబేడు తహసిల్దారుగా బాధ్యతలు తీసుకున్నారు. అంతకముందు శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆమె మాట్లాడుతూ కార్యాలయంలో నిరంతరము ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారం కోసం తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ను సన్మానించిన రెవెన్యూ సిబ్బంది



**పెళ్లకూరు,పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 30**

ఇటీవల ప్రభుత్వం రెవెన్యూ శాఖలో బదిలీల ప్రక్రియను నిర్వహించారు. ఇందులో భాగంగా పెళ్లకూరు మండల తాసిల్దార్ గా బాధ్యతలు నిర్వహించిన ద్వారకానాథ్ రెడ్డి ని బాలాయపల్లి మండలానికి బదిలీ చేయడంతో ఆ స్థానంలో తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిహెచ్ హరికృష్ణ ను తాసిల్దార్ గా నియమించడంతో ఆయన సోమవారం పెళ్లకూరు మండల తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది పూలమాల, శాలువాతో సన్మానించి గౌరవపదంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిల్లకూరు మండలంలో రెవెన్యూ సమీక్షా సమావేశం





**గూడూరు, పెన్ పవర్, జూన్ 30**

చిల్లకూరు మండలం జ్యోతి కాటా దగ్గర మండల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నిర్వహించారు. ఈ సమావేశంలో పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ తానంకి నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలో రెవెన్యూ సిబ్బంది ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకూడదని, వారి సమస్యలను వేగంగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో ఆక్రమించబడిన ప్రభుత్వ భూములను పరిశీలించి, నిజంగా భూమిలేని పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక న్యాయం, పారదర్శక పాలన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన అన్నారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేలా రెవెన్యూ శాఖ సమర్థవంతంగా పనిచేయాలని కోరారు.

## ట్రాఫిక్ వలయంలో శ్రీకాళహస్తి



**శ్రీ కాళహస్తి : పెన్ పవర్ ప్రతినిధి జూన్ 30**

ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తికి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. దీంతో పట్టణంలో నిత్యం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. ఆర్టీసీ బస్టాండ్, సన్నిధివీధి, పెద్ద మసీదు వీధి, జయరాంరావు వీధిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాలలో ఆటోలు, స్కూటర్లు ఎక్కడపడితే అక్కడ ఆపడంతో ఈ సమస్య నెలకొన్నట్లు స్థానికులు తెలిపారు. ట్రాఫిక్ సమస్యపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.





**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్), మచిలీపట్నం,జూన్,30**

సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా నెల రోజులపాటు టిడిపి శ్రేణులు అందరూ ప్రజల్లో ఉండి మన కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించి, వైసిపి కుట్రలను ప్రజలకు వివరిస్తూ తిప్పి కొట్టడం మన బాధ్యతగా తీసుకోవాలి... తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు... కష్టపడి తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించి పదవులు ఇవ్వడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ముందుంటారని అనడానికి నిదర్శనమే మాదివాడ వెంకట నరసింహారావుకు కృష్ణాజిల్లా పోక్సో కోర్టుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించడం అని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్,కొనకళ్ళ నారాయణరావు అన్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాదివాడ వెంకట నరసింహారావు కొనకళ్ళ నారాయణరావును ఆయన నివాసం వద్ద సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని తనకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అవకాశం కల్పించిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుకు కృతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ...పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తిస్తుంది అనడానికి నిదర్శనమే మాదివాడ వెంకట నరసింహారావు కు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అవకాశం కల్పించడం అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నెల రోజులపాటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ ప్రజల్లో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించిన విధంగా ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని జిల్లాలోని టిడిపి శ్రేణులకు కొనకళ్ళ నారాయణరావు సూచించారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు, ప్రత్యర్థులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టేలా అమలు చేస్తున్న కుట్రలను కూడా ప్రజలకు వివరించాలి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, మత్స్యకార భరోసా కింద 250 కోట్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకం వర్తింప చేశామని, దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చామని ఎక్కడ పొరపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నాం అన్నారు. అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీరుస్తోంది అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఇస్తాం అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. అర్చకులకు 15 వేల రూపాయలు, నాయి బ్రాహ్మణులకు 15 వేల రూపాయలు, పాస్టర్లకు ఐదువేల రూపాయలు, ఇమామ్ మౌజన్లకు 5 వేలు, పదివేల రూపాయల చొప్పున గౌరవ వేతనం కూటమి ప్రభుత్వం తరపున అందిస్తున్నాం అన్నారు. అమరావతి రాజధాని, పోలవరం పనులను చంద్రబాబు పరిగెత్తిస్తున్నారు అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఎంతో అభివృద్ధి చేస్తున్నారు అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వ సంవత్సర కాలంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు రావడానికి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. ఇలాంటి మంచి పనులన్నీ ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని. నెలరోజులపాటు జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులను కొనకళ్ళ నారాయణరావు కోరారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాదివాడ వెంకట నరసింహారావు మాట్లాడుతూ.... కృష్ణాజిల్లా పోక్సో కోర్టుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కొనకళ్ళ నారాయణరావు, జిల్లాలోని కూటమి ప్రజా ప్రతినిధులు అందరికీ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాదివాడ వెంకట నరసింహారావు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. తనపై నమ్మకం ఉంచి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించినందుకు ప్రాసిక్యూషన్ కు మంచి పేరు తేవడం కోసం కృషి చేస్తాను అని మాదివాడ వెంకట నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, న్యాయవాది, కొనకళ్ల రాధాకృష్ణారావు, టిడిపి నాయకుడు, కే అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధుల మంజూరుకు అంచనాలు తయారు చేయాలి -జిల్లా కలెక్టర్



**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జూన్, 30:**

జిల్లాలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు మంజూరుకు అంచనాలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన స్మార్ట్ ఆంధ్రా ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) డాక్టర్ ఎన్ నరేష్ తో కలసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో (సిఎస్ఆర్) నిధులు మంజూరుపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పన, రక్షిత మంచినీటి పథకాలకు అవసరమైన మరమ్మతులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్లు, వినికిడి పరికరాలు, వాకర్లు తదితర అవసరమైన ఉపకరణాలు, మున్సిపాలిటీలకు చెత్తను తరలించే ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్లు వంటి అవసరాల కోసం ఆయా శాఖల అధికారులు



అంచనాలను రూపొందించి నివేదిక సమర్పించాలని సూచించారు. నివేదిక తయారీలో ప్రాధాన్యత పనులను దృష్టిలో ఉంచుకొని తయారు చేయాలన్నారు. ప్రస్తుతం కొన్ని శాఖలు నిధులు మంజూరు కోరుతూ పనులను ప్రతిపాదించాయని, అయితే ప్రాధాన్యత గల పనులను సూచిస్తూ సవరించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. గుడివాడలో తాగునీటి వసతి కల్పనకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ హామీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రక్షిత మంచినీటి పథకాల మరమ్మతులకు అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సీటీ స్కాన్ పరికరం కొనుగోలు, భవనాలు లేని పాఠశాలల్లో నిర్మాణాలు, మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఆర్టి సెంటర్ భవన నిర్మాణం, పలు పీహెచ్సీలలో అవసరమైన వైద్య పరిసరాలు కోసం తక్షణమే ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ ఎస్ భీమరాజు, డీఈఓ పీవీజే రామారావు, సమగ్ర శిక్ష ఏపీసీ కుముదిని సింగ్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు, మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎం గద్దె సుబ్బారావును స్ఫూర్తిగా తీసుకోవాలి


## ఎమ్ ఎల్ పి ఎస్ అధ్యక్షులు కోటి

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 30**

జిల్లా కలెక్టర్ ప్రశంసలు అందుకున్న ఏపీఎం గద్దె సుబ్బారావును స్ఫూర్తిగా తీసుకొని అధికారులు పనిచేయాలని ఎమ్ ఎల్ పి ఎస్ అధ్యక్షులు కోటి అన్నారు సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం నందు ఏపీఎం గద్దె సుబ్బారావును కలిసి ఆయన చిరు సత్కారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఫోర్ కార్యక్రమం అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ ప్రశంసించారని కొనియాడారు తద్వారా ఎక్కువ నిరుపేదలకు లబ్ధి చేకూరిందని తెలిపారు ఇదే మాదిరిగా జిల్లాలోని అధికారులు అందరూ స్ఫూర్తివంతంగా పనిచేసి నిరుపేదలకు ఆదుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో టి సుబ్బయ్య ఎం నరేంద్ర బాబు సాయి పాల్గొన్నారు.



## శ్రీవారాహిదేవి అవతారంలో కనకదుర్గాదేవి



**పలమనేరు జూన్ 30, (పెన్ పవర్)**

పలమనేరు పట్టణంలోని పాతపేట నందు వెలిసిన శ్రీకనకదుర్గాదేవి దేవస్థానంలో సోమవారం ఆషాడ గుప్త శ్రీవారాహి నవరాత్రులలో భాగంగా అమ్మవారిని దేవాలయ అర్చకులు వారాహీదేవి అవతారంలో అలంకరించి,ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో జూలై 4వ తేదీ శుక్రవారం నవమి వరకు ఆషాడ గుప్త శ్రీవారాహి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ప్రతి మంగళ,శుక్రవారాలలో రాహుకాల పూజలు , అభిషేకాలు,ప్రతి అమావాస్య రోజున ప్రత్యేక పూజలు,దుర్గా హోమం, కుంకుమార్చనలు, పౌర్ణమి లలితా సహస్రనామ హోమం, పారాయణంతో పాటు, ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు శ్రీకనకదుర్గాదేవి దేవస్థాన కమిటీ సభ్యులు కె.వి.రమణ, సిపి ప్రకాష్,కేఎం నాగరాజు,యువరాజు తదితరులు తెలిపారు.

## మునుస్వామినాయుడను పరామర్శించిన దొరవారి సత్రం వైసీపీ నాయకులు



**దొరవారిసత్రం, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 30**

చెన్నై హాస్పిటల్ లో కన్ను ఆపరేషన్ చేసుకొని నాయుడుపేట తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుంబక మునస్వామి నాయుడును పరామర్శించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దొరవారి సత్రం మండల అధ్యక్షుడు అల్లూరు రాహుల్ రెడ్డి, మండల నాయకులు నేలబల్లి నల్లారెడ్డి సురేష్ రెడ్డి, వెదురుపట్టు నాయుడు దయాకర్ రెడ్డి నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల విభాగ అధ్యక్షుడు జాల రాజగోపాల్, పూలతోట వేలురు సుధీర్ నాయుడు, సింగనల్తూరు మీజురు మణి తొగరాముడి గోను ప్రసాద్, పుట్టమనేని సుబ్రమణ్యం, తుంగమడుగు కొక్కతోటి సుధాకర్ తదితరులు మునుస్వామి నాయుడు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసి కన్నలి ప్రతాప్ రెడ్డి



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,జూన్ 30.**

శ్రీ కాళహస్తి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి తో అయన మాట్లాడుతూ శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేయాలని కోరారు.. అలాగే రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా వస్తాను అని తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆయనతో మాట్లాడుతూ రాష్ట్రం విడిపోక ముందు తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో గొపాలన్నతో కలిసి పనిచేసిన సమయం, ఆయనతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది. అలాగే గొపాలన్న కుమారుడు సుధీర్ రెడ్డి ఎలా ఉన్నారు అని అడగడం జరిగిందని కన్నలి ప్రతాప్ రెడ్డి తెలిపారు.

# మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను స్వయంగా విని, చట్టపరిధిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాం - ఎస్పీ ఆర్. గంగాధర రావు







**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జూన్, 30:**

కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, ఐపీఎస్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలో "మీ కోసం" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడుతుంది. ఈరోజు ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలతో 38 మంది హాజరయ్యారు. ప్రతి ఒక్కరి సమస్యను ఎస్ టి స్వయంగా విని, చట్టపరిధిలో వాటి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుంటూ, ఆ ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు బదిలీ చేసి, వాటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సత్వర న్యాయం అందించేలా విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అలసత్వం లేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ లో పని చేస్తున్న మన అందరి బాధ్యత అని ఎస్పీ పోలీసు అధికారులకు తెలిపారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల విషయంలో బాధ్యతతో వ్యవహరించి, వారి విశ్వాసాన్ని నిలబెట్టడానికి ప్రతి పోలీసు అధికారి కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా సంప్రదించి, వారి సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు, సమస్యల తీవ్రతను అంచనా వేసి తక్షణ పరిష్కారం చూపేలా ముందడుగు వేస్తున్నారు. జిల్లా ఎస్పీ గారు, "మీ కోసం" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు విన్నా, వారి భద్రత, సంక్షేమం పోలీస్ శాఖకు ఎంతో ముఖ్యం అని చెప్పడమే కాకుండా, ప్రజలందరికీ కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉందని భరోసా కల్పించారు.

## ప్రజల మెరుగైన భద్రత కోసం మీకోసం కార్యక్రమం ద్వారా 88 ఫిర్యాదులకు పరిష్కార చర్యలు

**తిరుపతి, పెన్ పవర్ జూన్ 30 :**

జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్. ఆదేశాల మేరకు సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. అదనపు ఎస్పీలు కె. రావిమనోహరచారి, నాగభూషణం రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. వృద్ధులు, వికలాంగులు, మహిళలు తదితరులు తమ సమస్యలు తెలిపారు. మొత్తం 88 ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారులకు పంపించి తక్షణ పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## బోగోలు పంచాయతీ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు



**బిట్రగుంట పెన్ పవర్ జూన్ 30**

గ్రీవెన్స్ డే సందర్భంగా బోగోలు పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ జహీర్ పై; ప్రజావిజ్ఞప్తుల దీనంలో; వైఎస్ఆర్సిపి నాయకులు కలెక్టర్ ఫిర్యాదు చేశారు అని బోగోలు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు అబ్దుల్ జహీర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అవినీతి పెరిగిపోయిందన్నారు. తాగునీటి అవసరాల కోసం ఏడు లక్షలు పారిశుద్ధ్య సామాన్ల కోసం నాలుగు లక్షల రూపాయలు ప్రత్యేక పారిశుద్ధ్య పనుల కోసం నాలుగు లక్షల 47 వేల రూపాయలు స్వర్ణ పంచాయితీ శామ్యానాల కోసం 1,60,000 ఖర్చుపెట్టినట్లుగా చూపించడం జరిగిందని, వీటిలో భారీ అవినీతి చోటుచేసుకుందని అన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బోగోలు పంచాయతీ ప్రజలు కోరారు అని అన్నారు.

## విద్యార్థులకు తాడేపల్లి మహాలక్ష్మి పురస్కారం



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 30**

గత విద్యా సంవత్సరం (2024-25)లో పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు (500 పైన)సాధించిన విద్యార్థులకు అమెరికా పౌరు లైన తాడేపల్లి సుబ్రహ్మణ్య శర్మమాతృ మూర్తి పేరు మీద తాడేపల్లి మహాలక్ష్మి పురస్కారాలను సోమవారం మండలంలోని సురేపల్లి వి పి ఆండ్ జి యస్ యం ఉన్నతపాఠశాల విద్యార్థులకు పాలక వర్గ అధ్యక్షులు చేతుల మీదుగా అందించటంజరిగిందని ప్రధానోపాధ్యాయులుకూచిభోట్ల శ్రీ నివాసశర్మ తెలిపారు. ఈ సందర్భమ్ గా అయన మాట్లాడుతూ శనగపల్లి నవ్య(568) రూ 20వేలు, పెనుమాల ఆదర్శ్ బాబు(566)రూ 20 వేలు, బొర్రా గీతికాశ్రీ(555)రూ 20 వేలు, మురాల హర్ష మణికంఠ(540)రూ 10వేలు, ఆరేవల్లి బాలవెంకట శ్రీనివాస్(533)రూ 10 వేలు, గుంటి జయశ్రీ(526). రూ 10 వేలు, జంపాని నితీష(522)రూ 10 వేలు, పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ వేపూరి చలమయ్య గారి చేతుల మీదుగా ఈ పురస్కారం అందించటం జరిగిందనితెలిపారు. కార్యదర్శి రావు వెంకట కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు కూచిభొట్ల శ్రీనివాసశర్మ ఈ కార్యక్రమం లో పాఠశాల పూర్వ విద్యార్థులు దీవి దుర్గా భవాని, జంగం అరుణారాణి, బొర్రా రాజేశ్వరి, జంపాని నాగకుమారి పాఠశాల ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అయినా వెంటనే జగన్మోహన్ రెడ్డి ప్రజల సొమ్ముని దుర్మార్గంగా దోచుకున్నాడు

### టిడిపి పార్టీ జిల్లా బీసీ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య ...

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 30.**



ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఉద్యోగస్తులను వ్యాపారస్తులను బడుగు బలహీన వర్గాలను పేద ప్రజలను కార్మికులను అందర్నీ మోసం చేసి దోచుకొని దాచుకొని ఆ రోజుపేరుకి జీతం రూపాయి.జీవోలతో జనాల సొమ్ము తో జల్సాలు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విలాసాలు విన్యాసాలు మాములువి కాదు.నువ్వు మామూలు వాడివి కాదురా బాబు. జీఓ నెంబర్ : 160 లోటస్ పాండ్ లో ఉన్న అప్పటి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటికి సిసి కెమెరాల ఖర్చు : రూ. 12.50 లక్షలు లోటస్ పాండ్ లో బాత్ రూమ్ కోసం : రూ. 12 లక్షలు,జీఓ నెంబర్ : 279 తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ "వ్యూ కట్టర్ కోసం రూ:3.25 కోట్లు .జీవో నెంబర్ : 139 తాడేపల్లి ప్యాలెస్ లో 24 గంటలు ఒక ఎలక్ట్రీషియన్ అందుబాటులో ఉండటానికి : రూ. 8.50 లక్షలు (మన ఇంట్లో పనికి అయితే, మహా అయితే, రోజుకి వెయ్యి తీసుకుంటు న్నారు. ఇక్కడ లక్షలు ఇచ్చేసారు)జీవో నెంబర్ : 146,తాడేపల్లి ప్యాలెస్ లో ట్రాన్స్ ఫార్మర్ కోసం : రూ. 97 లక్షలు తాడేపల్లి ప్యాలెస్ లో సిసిటీవీ, సోలార్ ఫెన్సింగ్ కోసం రూ. 1.25 కోట్లు. తాడేపల్లి ప్యాలెస్ లో ఏసి పెట్టటానికి రూ. 80 లక్షలు డీజీ సెట్ కోసం : రూ. 39 లక్షలు,తాడేపల్లి ప్యాలెస్ లో లైట్ లు పెట్టటానికి : రూ. 11.50 లక్షలు,ఏపీ సెక్రటేరియట్ లో ఉన్న ఇన్వర్టర్ పీక్కుని వచ్చి, తాడేపల్లి ప్యాలెస్ లో బిగించటానికి : రూ. 11 లక్షలు,జీవో నెంబర్ : 132 జగన్ ఇంటికి వెళ్ళే రోడ్డు వేయటానికి, 1 కిమీ రోడ్డుకి, : రూ. 5 కోట్లు జీవో నెంబర్ : 308 జగన్ ఇంట్లో కుర్చీలు, టేబుల్స్ కొనటానికి రూ. 39 లక్షలు,జీవో నెంబర్ : 133. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ నుంచి హెలిప్యాడ్ దాకా వెళ్ళటానికి, రోడ్డుకి ఫెన్సింగ్ వేయటానికి రూ. 40 లక్షలు తాడేపల్లి ప్యాలెస్ లో శాశ్వత ఐరన్ ఫ్రేమ్స్ తో గ్రిల్స్ పెట్టటానికి : రూ. 75 లక్షలు,తాడేపల్లి ప్యాలెస్ లో దొడ్లు కట్టటానికి : రూ. 43.50 లక్షలు జగన్మోహన్ రెడ్డి ఇంటి చుట్టూ సెక్యూరిటీ పోస్ట్స్ , గేట్స్ శాస్వతంగా పెట్టటానికి రూ. 31 లక్షలు,జీవో నెంబర్ : 329 తాడేపల్లి ప్యాలెస్ లో కూలర్ లు పెట్టటానికి రూ. 22.50 లక్షలు,జీవో నెంబర్ : 330. తాడేపల్లి ప్యాలెస్ లో కిటికీలు పెట్టటానికి రూ. 73 లక్షలు,జీవో నెంబర్ : 329. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారానికి ఎలెక్ట్రికల్ లైటింగ్ పెట్టటం కోసం : రూ. 22 లక్షలు. జీవో నెంబర్ : 1737 అప్పటి ముఖ్యమంత్రి. జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత పర్యటన కోసం, ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేయటానికి, జెరెసులాం వెళ్ళినందుకు : రూ. 22.52 లక్షలు. జీవో నెంబర్ : 254. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో తాత్కాలిక పనులు కోసం ఖర్చు : రూ. 22.50 లక్షలు. జీవో నెంబర్ : 1609. జగన్మోహన్ రెడ్డి ఫ్రెండ్ శ్రీకాంత్ రెడ్డి ఉండటానికి, బెజవాడలో ఒక అపార్ట్ మెంట్ ఫ్లాట్ అద్దె కోసం, లక్ష రూపాయలు. మళ్ళీ 5 వేలు ఖర్చుల కోసం కూడా జీవో నెంబర్ : 1742. బూడి ముత్యాల నాయుడు ఉండటానికి, బెజవాడలో ఒక అపార్ట్ మెంట్ ఫ్లాట్ అద్దె కోసం, లక్ష రూపాయలు. మళ్ళీ 5 వేలు ఖర్చుల కోసం కూడా జీవో నెంబర్ : 1741. దాడిశెట్టి రాజా ఉండటానికి, బెజవాడలో ఒక అపార్ట్ మెంట్ ఫ్లాట్ అద్దె కోసం, లక్ష రూపాయలు. మళ్ళీ 5 వేలు ఖర్చుల కోసం కూడా జీవో నెంబర్ : 1743. పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఉండటానికి, బెజవాడలో ఒక అపార్ట్ మెంట్ ఫ్లాట్ అద్దె కోసం, లక్ష రూపాయలు. మళ్ళీ 5 వేలు ఖర్చుల కోసం కూడా సాక్షిలో పని చేసే ఉద్యోగులకు, ప్రభుత్వం నుంచి జీతాలు, సలహాదారుడుసజ్జలకు ఇంట్లో టీ కప్పులు కొనుక్కోవటానికి రూ. 1.50 లక్షలు,సజ్జలకు ఇంట్లో ఫర్నిచర్ కొనుక్కోవటానికి రూ. 3 లక్షలు ఖర్చు చేసి ప్రజల సొమ్ముతో ఇన్ని రకాలు అవసరాలు తీర్చుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దగ్గర నుంచి ప్రభుత్వానికి వసూలు చేయాలని పత్రిక పూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య కోరుతున్నారు.

## వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

### సాదాసీదాగా ముగిసిన కౌన్సిల్ సమావేశం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 30 :**



మున్సిపల్ సాధారణ సమావేశం సాదాసీదాగా ముగిసింది. సోమవారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత ప్రారంభమైంది. పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడం లేదని నిలదీశారు. పట్టణంలో కొన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు టెండర్లను ఆహ్వానించామని, మరికొన్ని వార్డుల్లో పిలవాల్సి ఉందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అన్నారు. మునిసిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతం నుంచి ఎన్నో సార్లు చెబుతున్నా పట్టణంలోని మురుగు గణపవరం వ్యవసాయ భూముల్లోకి వస్తుందని ఆరోపించారు. ఇందుకు కారణం ప్రధాన కాల్వల్లో పూడికలు తీయటం లేదని, దీన్ని సరిచేయాలని కోరారు. కౌన్సిలర్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ విశ్వనాథ్ సెంటర్లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వార్డుకి రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పారు. ఇంతవరకు ఇవ్వలేదని కౌన్సిలర్ వి. కోటా నాయక్ ప్రశ్నించారు. పదో వార్డు బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ ఆయా వార్డులో పనులు పెట్టేటప్పుడు చెప్పాలని, అమృత పథకం స్కీం పరిస్థితి ఏంటి అని నిలదీశారు. కళామందిర్ థియేటర్ ఎదురుగా ఉన్నటువంటి షాపులు పరిస్థితి అర్థం కావడం లేదని, మంచి నీటి ట్యాంకర్లు అద్దెకు తీసుకురావాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. పైపు లైన్ లీకేజీలు ఎందుకు ఎక్కువగా వస్తున్నాయని వెల్లడించారు. కౌన్సిలర్ కునాల ప్రమీల మాట్లాడుతూ పాత విజయ బ్యాంకు పక్కన ఉన్న రోడ్డు అంతా గుంతల మయంగా ఉందని తక్షణమే బాగు చేయాలన్నారు వీటి పైన మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి, డిఈ రహీం మాట్లాడుతూ అమృత పథకం స్కీమ్ వారికి రూ. 4 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కొన్నిచోట్ల రోడ్లు పగలగొట్టారు. వారి చేత బాగు చేయించటమే కాకుండా పట్టణములోని పలు ప్రాంతాల్లో గుంతలను పుడిచే విధంగా చేస్తామన్నారు. ఉన్నటువంటి ట్రాక్టర్లు రిపేరు రావడం వల్లన అద్దెకు మంచినీటి ట్రాక్టర్లకు తీసుకుంటామని తెలిపారు. షాపులకు వేలంపాటలు నిర్వహించామన్నారు. కౌన్సిలర్లు చెప్పిన పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కౌన్సిలర్ యడ్ల ఇందిరా మాట్లాడుతూ తమ వార్డులో పనులు పెట్టలేదని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు.కౌన్సిలర్ జంగా సుజాత మాట్లాడుతూ తమ వార్డులోని కొంద్రుపాడు రోడ్డు వేయలేదని గతంలో ఈ విషయం చెప్పి ఉన్నామని తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్, డి ఈ మాట్లాడుతూ కుక్కల బెడద నివారించే విధంగా చేస్తామని, త్వరలోనే ఆ రెండు వార్డుల్లో ఉన్నటువంటి పనులకు టెండర్లను పిలుస్తామన్నారు. అనంతరం ఎజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు ప్రకటించి, చైర్మన్ సభ ముగించారు.

## విద్యతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యం..యాగంటి మల్లికార్జున రావు



**మాచర్ల జూన్ 30 (పెన్ పవర్)**

మాచర్ల పట్టణం నెహ్రూ నగర్ (వీరభద్రపురం) ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం గాదే కిరీట్ రెడ్డి రిటైర్డ్ ఫంక్షన్ కు హాజరై కిరీట్ రెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థి విద్యార్థులు కూటమి ప్రభుత్వం తరఫున అందిస్తున్న స్కూల్ బ్యాగ్స్ మరియు పుస్తకాలను పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీ యాగంటి మల్లికార్జున రావు. మాట్లాడుతూ విద్యాశాఖ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వంలో నిర్వీరమైన విద్యారంగాన్ని అభివృద్ధి బాటలో పట్టిస్తూ స్కూల్స్ మరియు కాలేజీలకు మౌలిక వసతులు కల్పించి విద్యా రంగా అభివృద్ధికి నూతన నాంది పలికారు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యువగళం రథసారధి నారా లోకేష్ బాబు అని కొనియాడారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థి విద్యార్థులకు స్కూల్స్ ఓపెనింగ్ రోజే పాఠ్యపుస్తకాలు మరియు బ్యాగ్స్ అందించిన ఘనత నారా లోకేష్ బాబు కి చెందిందని వెల్లడించారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరూ చదవాలి అనేది మన కూటమి ప్రభుత్వ లక్ష్యం అని వెల్లడించారు... తల్లికి వందనం పథకం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టాం... చంద్రబాబు సూపర్ సిక్స్ లో ప్రధానమైన హామీ తల్లికి వందనం. ఈ తల్లికి వందనం ద్వారా 8,745 కోట్ల రూపాయలను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమచేయడం జరిగింది...అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థి విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్న ఘనత దేశం మొత్తం మీద ఒక్క నారా లోకేష్ బాబు మాత్రమే అని వెల్లడించారు... నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామం దగ్గర కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సెంట్రల్ స్కూల్ ఏర్పాటు కాబోతుంది అని వెల్లడించారు. జూలై 5న పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పెట్టబోతున్నాం. ఆ సమావేశంలో తల్లిని ఎలా గౌరవించాలి, ఎలా ఆశీర్వాదం తీసుకోవాలో నేర్పించేలా చర్యలు తీసుకుంటాం. సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. సమాజంలో మహిళ గౌరవాన్ని నిలబెట్టడమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని యాగంటి మల్లికార్జునరావు వెల్లడించారు.. దేశం లో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఏడాదిలో రూ. 34 వేల కోట్లు అందించాం. మత్స్యకార భరోసా కింద రూ. 250 కోట్లు ఇచ్చాం. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం.. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చాం.

**ఎక్కడా పొరపాట్లు దొర్లకుండా పరీక్షలు నిర్వహిస్తున్నాం...**

204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ. 5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నాం. వచ్చే నెల కేంద్రం పీఎం కిసాన్ ఇస్తుంది... అదే రోజున రాష్ట్రం తరపున అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఇస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అర్చకులకు రూ. 15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ. 15 వేలు, పాస్టర్లకు రూ. 5వేలు, ఇమామ్ మౌజన్లకు రూ. 5 వేలు, రూ. 10 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తుంది మన కూటమి ప్రభుత్వమని యాగంటి మల్లికార్జున రావు గారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కెసిపి సిమెంట్ చీఫ్ జనరల్ మేనేజర్ రమణ, ఎలక్ట్రికల్ డీజీఎం రామకోటేశ్వరరావు, నూటన్స్ కాలేజీ కరస్పాండెంట్ జొన్న శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు నాసరయ్య, తిక్క కొండలు, దుర్భాగుల ప్రసాద్ రావు,గోలి వెంకటేశ్వర్లు మరియు స్కూల్ టీచర్స్ మరియు విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

## జూలై 02 శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో పుష్పయాగం

### జూలై 1న అంకురార్పణ



**తిరుపతి/పెన్ పవర్/జూన్ 30**

తిరుపతిని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 02న పుష్పయాగం వైభవంగా జరుగనుంది. ఇందుకోసం జూలై 01వ తేదీ సాయంత్రం 5.30 – 8.30 గం.ల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు. జూలై 02వ ఉదయం 09.30 – 11.30 గం.ల వరకు శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం ఘనంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం 01 – 04 గం.ల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు. పుష్పయాగంలో వివిధ రకాల పుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారికి విశేషంగా అభిషేకం చేస్తారు. జూన్ 02 నుంచి 10 వరకు శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. ఈ ఉత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలిసీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సాయంత్రం 6.00 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ. 516/- చెల్లించి ఈ యాగంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక రవికె, ఉత్తరీయం బహుమానంగా అందజేస్తారు. వార్షిక పుష్పయాగం సందర్భంగా జూలై 01, 02 తేదీల్లో ఊంజల్ సేవను రద్దు చేశారు.